ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 206
గురువారం 30 జనవరి 2025 / చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ / HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## అక్కడుంది విరాట్ కోహ్లీ..
లైవ్ స్ట్రీమింగ్‌కు బీసీసీఐ ఓకే!



07

# మహాకుంభమేళాలో భారీ విషాదం

## తొక్కిసలాటలో కనీసం 20మంది మృత్యువాత



- మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు
- చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన
- భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు
- తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం
- అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు



ప్రయాగ్‌రాజ్, రోమింగ్‌న్యూస్: గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట

మిగతా 2 లో



## మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ తక్షణ స్పందన
- సహాయక చర్యలపై సీఎంతో ప్రధాని పలుమార్లు సమీక్ష
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా

02



04

## కేటీఆర్, హరీశ్‌రావు నా కాలిగోటికి కూడా సరితూగరు

- ప్రతిపక్ష హెూదా కోసం కేటీఆర్, హరీశ్‌రావుల మధ్య విభేదాలు
- పనికిరాని మాటలు మాట్లాడితే సహించను : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

- ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ
- మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

“ హైదరాబాద్, రోమింగ్‌న్యూస్: పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసర్తత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## పర్యాటకులను ఆకట్టుకునేలా

సమ్మక్క-సారలమ్మ జాతర

- జాతరచుట్టూ ఉన్న పర్యాటక ప్రాంతాలతో సర్క్యూట్
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు



.. వివరాలు 2లో

## ఇస్రో ప్రయోగాలకు వందనం

- వందో రాకెట్ ప్రయోగం విజయవంతం
- నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15
- హర్షాతిరేకం వ్యక్తంచేసిన ఇస్రో ఉద్యోగులు



**తిరుపతి, రోమింగ్‌న్యూస్:** ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహకరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్–15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్‌వీఎస్–02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో

మిగతా 2 లో



04

## విదేశీ అమ్మాయిలతో వ్యభిచారం

దాడి చేసి పట్టుకున్న ఎస్‌వోటి పోలీసులు



04

## మనవడిని రెచ్చగొట్టిన నాయనమ్మ..

సూర్యాపేట పరువు హత్య కేసులో విస్తుపోయే నిజాలు

## రైతులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు

గతంలో రుణమాఫీ పేరుతో మోసం



- రైతులపై రూ.11,145 కోట్ల మేర వడ్డీ భారం
- బడ్జెట్‌లో రూ.72 వేల కోట్ల నిధులు కేటాయించాం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

04


## మోగిన ఎన్నికల నగారా



- పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్.. 27న ఎన్నికలు

**హైదరాబాద్,రోమింగ్‌న్యూస్:** తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. వరంగల్, ఖమ్మం

మిగతా 2 లో





04

## అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

సీఎం రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ లేఖ

ప్రతి అక్షరం ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
30 జనవరి
2025




# మహాకుంభమేళాలో భారీ విషాదం

మొదటి పేజీ తరువాయి

చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు పక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంత మంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి..



ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయట పడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి.

దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

హైదరాబాద్,జనవరి29 : పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసర్తత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో ప్లలెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.



## మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ తక్షణ స్పందన**

**సహాయక చర్యలపై సిఎంతో ప్రధాని పలుమార్లు సమీక్ష**

**ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా**

న్యూఢిల్లీ/ప్రయాగ్‌రాజ్, జనవరి 29 : మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణ సహాయక చర్యలకు ముఖ్యమంత్రి యోగి ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోడీ ఇప్పటికే మూడుసార్లు యోగితో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. కుంభమేళా పరిస్థితి పై ప్రధాని మోదీ సమీక్షిస్తూనే ఉన్నారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రధాని ఆదేశించారు. యూపీ ప్రభుత్వ అధికారులతో ఆయన టచ్‌లోనే ఉన్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన చర్యల్ని ఆయన సూచించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా యూపీ సీఎంతో పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మహాకుంభమేళా లో తొక్కిసలాట జరగడంతో భక్తులకు యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ విజ్ఞప్తి చేశారు. గంగామాతకు సమీపంలోని ఘాట్ వద్ద స్నానాలు చేయాలని సూచించారు. త్రివేణి సంగమం కేంద్రం వైపు వెళ్లి మొక్కులు చెల్లించడానికి ఎవరూ వెళ్లందంటూ భక్తులను కోరారు. అమృత స్నానం కోసం చాలా ఘాట్‌లు ఏర్పాటు చేశామని, అక్కడ స్నానాలు చేయాలని కుంభమేళాలో ప్రచారం చేశారు. మౌని అమవాస్య సందర్భంగా యుపిలోని ప్రయాగ్ రాజ్ కు భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 20మృతి చెందగా 50 మందికి పైగా భక్తులు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక కుంభమేళాలో విషాదం చోటుచేసుకోవడంతో అంతా దిగ్భ్రాంతి నెలకొంది. మౌని అమావాస్య సందర్భంగా నెలకొన్న రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. 'ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా' అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చారు.మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం భక్తులు పోటెత్తారు. ఈక్రమంలోనే బుధవారం తెల్లవారుజామున రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. బారికేడ్లు విరగడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో కనీసం 20 మంది మృతిచెందినట్లు పలు మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే, యూపీ సర్కారు మాత్రం మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

## పర్యాటకులను ఆకట్టుకునేలా సమ్మక్క-సారలమ్మ జాతర

**జాతరచుట్టూ ఉన్న పర్యాటక ప్రాంతాలతో సర్క్యూట్**

**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**

హైదరాబాద్,జనవరి 29 : సమ్మక్క - సారలమ్మ జాతర జరిగే సమయంలో భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా రెవెన్యూ, ఫారెస్ట్, టూరిజం డిపార్ట్‌మెంట్లు సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ఆ యా శాఖల ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ జాతరతో పాటు ఆ సమీప పర్యాటక ప్రాంతాలు, ఆలయాలను కలుపుతూ ఒక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా వారికి సీఎం సూచించారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 10వ తేదీ లోపు పూర్తి టూరిజం పాలసీని సిద్ధం చేయాలని ఉన్నతాధికారులకు ఆయన గడువు విధించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో టూరిజం పాలసీ విధి విధానాలు ఖరారు చేసేందుకు పలు శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. అందులోభాగంగా దేశ, విదేశాల్లోని బెస్ట్ పాలసీలను అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పాలసీని రూపొందించాలని చెప్పారు. అలాగే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా తెలంగాణ టూరిజం పాలసీ ఉండాలంటూ ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎకో, టెంపుల్ టూరిజంపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని ఈ సందర్భంగా వారికి వివరించారు. ఆదిలాబాద్, వరంగల్, నాగార్జున సాగర్ తదితర ప్రాంతాలలో ఎకో టూరిజంను మరింత అభివృద్ధి పరిచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సింగపూర్ తరహా ఎకో టూరిజం విధానాలను పరిశీలించాలంటూ ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వచ్చే గోదావరి, కృష్ణా పుష్కరాలకు దేశవ్యాప్తంగా భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎకో టూరిజంకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని పేర్కొన్నారు.

# ఇస్రో ప్రయోగాలకు వందనం

మొదటి పేజీ తరువాయి

భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది. భారత్ తన మొదటి పెద్ద ఉపగ్రహాన్ని 1970, ఆగస్టు 10న శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇస్రో 99 ప్రయోగాలు చేయడానికి 46 ఏండ్ల సుదీర్ఘ కాలం పట్టింది. ఇప్పటివరకు ఇస్రో సాధించిన ప్రగతి వెనుక పలు తరాల శాస్త్రవేత్తల కృషి ఉన్నదని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం సంచాలకులు రాజరాజన్ మంగళవారం మీడియాకు తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిని సాధించింది. ఇస్రో తన వందో ప్రయోగాన్ని బుధవారం ఉదయం ప్రయోగించింది. శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6-23 గంటలకు రాకెట్‌ని ప్రయోగించింది. రెండవ లాంఛ్ ప్యాడ్ నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. ఇస్రో అభివృద్ధి చేసిన నావిగేషన్ ఉపగ్రహాన్ని రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఆర్బిట్‌లో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇస్రోకి ఇది వందవ రాకెట్ ప్రయోగం. కాగా డాక్టర్ నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక ఇది మొదటి ప్రయోగం. కాగా ఈ ప్రయోగం విజయవంతమైంది. ఈ ఏడాది ఆరంభంలోనే నింగిలో రెండు ఉపగ్రహాలని డాకింగ్ ద్వారా రెండు కలిపి ఇస్రో సత్తా చాటింది. ఈ ఏడాది మరో రెండు డాకింగ్ ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపనుంది. అతిత్వరలో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం బుధవారం ఉదయం సరిగ్గా 6.23 గంటలకు ఈ-15 రాకెట్‌ని ప్రయోగించారు. రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఉ÷క్ష ఆర్బిట్‌లోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో ఆనందం వెల్లివెరిసింది. భారత భూభాగంపై సముద్ర తీరానికి 1500 కి.మీ మేర మెరుగైన నావిగేషన్ సిస్టం అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యం. అమెరికా తరహాలో జీపిఎస్, వ్యవసాయం, అత్యవసర సేవలు, విమానాల రవాణా, మొబైల్ లొకేషన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచ దేశాలకు మన దేశకీర్తిని ఇస్రో మరోసారి

చాటింది. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వీ.నారాయణన్ మాట్లాడుతూ.. ప్రయోగం జరిగిన 19 నిమిషాల 10 సెకండ్ల రాకెట్ ప్రయాణం తరువాత ఉపగ్రహం కక్షలోకి చేరుకుందన్నారు. ఉపగ్రహం 10 ఏళ్ళ పాటు అంతరిక్షం నుంచి నావిగేషన్ సేవలు అందిస్తుందని, ఈ ప్రయోగ విజయం భారత దేశానికి ముఖ్యమైన మైలు రాయి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఇస్రో ప్రయోగించిన వందవ రాకెట్ కావడంతో ప్రత్యేకత సంతరించుకుందని.. ఇస్రో విశిష్ట ప్రయోగాల అభివృద్ధిలో సతీష్ ధావన్, ఏపీజే అబ్దుల్ కలామ్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు తన 100 ప్రయోగాల ద్వారా 548 శాటిలైట్‌లను కక్ష్యల్లోకి ప్రవేశపెట్టిందని డాక్టర్ వీ.నారాయణన్ పేర్కొన్నారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
30 జనవరి
2025






# జవాబుదారీతనం లేని పాలక, ప్రతిపక్షాలు !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివర్లో ప్రారంభమవుతున్న వేళ కొత్తగా ఆశలు చిగురిస్తున్నా.. అందుకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని భావించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే గత పదేళ్ల కాలంలో బడ్జెట్ సమావేశాల ద్వారా ఎలాంటి అద్భుతాలను చూడలేదు. ప్రజలు రక్తమాంసాలు ధారపోసి కడుతున్న పన్నులతో పాలకులు జలసాలు చేస్తున్నారు. ఫస్ట్‌క్లాస్ రైళ్లల్లో, విమానాల్లో తిరుగు తున్నారు. అందమైన భవంతుల్లో ఉంటున్నారు. తమ అవసరాలకు లెక్కకు మిక్కిలి ఖర్చు పెట్టుకుంటు న్నారు, తమకు అవసరమైన మేరకు జీతాలు పెంచేసుకుంటున్నారు. పెన్షన్లు పొందుతున్నారు. కానీ వీరంతా దేశం కోసం, ప్రజల కోసం ఏనాడూ ఆలోచించడం లేదు. ఒక్క సమస్యపైనా చర్చించడం లేదు. బడ్జెట్‌లో గొప్పగా కేటాయింపుల పేరుతో నిర్మలమ్మ విన్యాసాలు చూస్తూనే ఉన్నాం. ఉద్యోగాలు రావడంలేదు. ధరలు తగ్గడంలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ తిప్పలూ తగ్గడం లేదు. ఈ క్రమంలో బడ్జెట్ కొత్తగా ఉంటుందని ఎవరైనా భావించినా, ఊహించినా భంగపాటు తప్పదు. ఈ నెల 31న మొదలయ్యే తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. రెండవ విడత సమావేశాలు నెల రోజుల తర్వాత మార్చి 10 మొదలై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. గురువారం అంటే 30న అకిలపక్ష భేటీ యధావిధిగా ఉంటుంది. ఫలానా సమస్యలపై చర్చించాలని విపక్షాలు, సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రభుత్వం కోరడం ఏటా జరుగుతున్న తంతు కావడం విశేషం. అందువల్ల మనం అద్భుతాలు సృష్టిస్తారని అనుకోవడానికి లేదు. ప్రధానంగా విపక్షం కూడా పెద్దగా సీరియస్‌గా ఉండడం లేదు. వారికి పదవులు, గద్దెనెక్కే వ్యూహాలపై ఉన్న ధ్యాస, ఆలోచన ప్రజల సమస్యలపై ఉండడం లేదు. అందుకే చిన్నచిన్న సమస్యలను పెద్దవిగా చూపుతూ ఆందోళనలుచేయడం, వాకౌట్లు చేయడం, సమావేశాలను వాయిదా వేయించడం వంటి విన్యాసాలతో సరిపుచ్చుతున్నారు. ఇకపోతే తొలివిడత సమావేశాలు ప్రారంభం రోజున అంటే 31న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసగిస్తారు. ఇదికూడా ఆనవాయితీగా వస్తున్న ఆచారం. మర్నాడు, ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2025- 26 కు వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం ఒక విశేషం అయితే, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఎ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి తొలి బడ్జెట్ కావడం మరో విశేషంగా చూడాలి. ఇవన్నీ కూడా యాంత్రికంగా సాగుతున్న తంతుగానే చూడాలి. వీరు బడ్జెట్ ప్రవేశ పెట్టడం, బాగుందని చంకలు గుద్దుకోవడం, బాగోలేదని విపక్షాలు విమర్శించడం కూడా యథాలాపంగా జరిగిపోతూ ఉంటుంది. అందుకే పార్లమెంట్ సమావేశాల పట్ల రాజకీయ వర్గాల్లోనే కాకుండా, సామాన్యులలో కూడా ఏయేటికాయేడు ఆసక్తి సన్నగిల్లుతోంది. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలను చర్చించి, పరిష్కార మార్గాలు చూపించవలసిన పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిదని పార్లమెంట్ గురించి గొప్పలు చెబుతున్న నేతలు కావచ్చు, అధికార ప్రతిపక్షాలు రెండూ కూడా పార్లమెంట్‌కు తగిన గౌరవం ఇవ్వడం లేదు. ఏదో మొక్కుబడి తంతుగా, సమావేశాలు నిర్వహించడమే కానీ, పద్ధతిగా, ప్రజాస్వామ్య బద్ధంగా సభను నిర్వహించాలనే ఆలోచన, ఇరుపక్షాల్లోనూ కనిపించడం లేదు. అందుకే బడ్జెట్ సమావేశాలే కాదు..ఎప్పుడు సమావేశాలు జరిగినా మమ అనిపించేస్తున్నారు. గత శీతాకా పార్లమెంట్ సమావేశాలు కూడా ఇలాగే ముగించేశారు. అంబేద్కర్‌న అమిత్ షా అవమానించాలన్న నెపంతో కాంగ్రెస్ నానా యాగీ చేసిన సంగతి దేశం మరచిపోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, ప్రారంభమవుతున్నాయని అంటే, సమావేశాల్లో ఏయే అంశాలు చర్చకు వస్తాయి, ప్రజాసమస్యలు ఏ మేరకు చర్చకు వస్తాయి, అనే చర్చ ఒకప్పుడు జరిగేది. అధికార పార్టీ ఒళ్లు దగ్గర పెట్టుకుని ఉండేది. ప్రతిపక్షం కూడా ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్దం అయి వచ్చేది. ఇప్పుడా శ్రమ ఇరువర్గాలకు లేకుండా పోయింది. బడ్జెట్ సమావేశాలు అనగానే ధరలు తగ్గిస్తారా, పెంట్రోల్‌పై సుంకాలు ఎత్తేస్తారా, ఇనకమ్ ట్యాక్స్ స్లాబులు తగ్గుతాయా అని చూస్తుంటారు. కానీ ఇవేవీ పట్టడం లేదు. అంతెందుకు ఇవన్నీ చర్చించడానికి అసలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగుతాయా అన్నదే అనుమానం. ఎందుకంటే విపక్షాలు ఏదో ఒక గొడవను ముందుకు తీసుకుని వచ్చి బాయ్‌కాట్ చేయడం అలవాటు చేసుకున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత నుంచి ఏమో గానీ మన్మోమన్ నాటి నుంచి నేటి మోడీ వరకు పార్లమెంట్ సమావేశాలు, దేశంలో రాజకీయాలు దిగజారయని చెప్పడానికి సంకోచించాల్సిన పనిలేదు. సమావేశాలు జరిగినప్పుడల్లా ప్రజాధనం వృథా కావడం మినహా మరో ప్రయోజనం కానరావడం లేదు. దిగజారుతున్న పార్లమెంట్' ప్రమాణాలకు గత పార్లమెంట్ సమావేశాలన్నీ కళ్లకు కట్టాయి. అందుకే ఇప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ఏదో పొడుస్తారని అనుకోవడానికి లేదు. పార్లమెంట్ సమావేశాల సమయం వృథా కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. దీనికి పార్లమెంట్ సభ్యులు సమాధానం చెప్పాలి. ప్రజలకు జవాబుదారీతనం లేని ప్రజాస్వామ్యం అవసరమా అన్న చ ర్చ చేయాలి. పార్లమెంట్ సభ్యులను రీకాల్ చేయగలిగేలా రాజ్యాంగం ఉండాలి. ప్రజా ధనం వృధా చేయడం, వరుసగా కొందరే పార్లమెంట్ సభ్యులుగా ఎన్నిక కావడం వంటివన్నీ పోయినప్పుడే మన దేశం బాగుపడగలదు.



# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

## 30న స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ,జనవరి 29 : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఈ నెల 30న జరగనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. ఈ మేరకు పార్లమెంటరీ బులిటెన్ విడుదలైంది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడతారు. అదేరోజు ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు ఈ నెల 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని, ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపిలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతోపాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈసారి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బ్జడెట్‌ను ప్రవేశపెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికార పక్షమే పార్లమెంట్‌ను స్తంభింపజేస్తూ? మంత్రి సుద్దులు చెబుతున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

# రావి సురేందర్‌రెడ్డికి కేశవరావు జాదవ్ పురస్కారం

## రావికి అత్యున్నత పురస్కారం పట్ల తెలంగాణ వాదుల్లో హర్షం



భువనగిరి, రోమింగ్ న్యూస్: తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన టీజీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి సురేందర్ రెడ్డికి కేశవరావు జాదవ్ స్మారక పురస్కారం దక్కింది. హైదరాబాదులోని నారాయణగూడ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. న్యాయవాది, విద్యావేత్త తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాటు నమాత్ పల్లి గ్రామంలోని పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ నిర్మాణంలో ఎంతో క్రియాశీల పాత్ర పోషించిన సురేందర్ రెడ్డికి అవార్డు దక్కడం పట్ల తెలంగాణవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ అమరుల ఆశయ సాధన సమితి ఈ పురస్కారాన్ని అందజేయడం అభినందనీయమని పేర్కొన్నది. ఎమ్మెల్సీ కోదండరాం, ప్రజా గాయని విమలక్క, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తదితరులు సురేందర్ రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. నికార్సయిన తెలంగాణ ఉద్యమకారునిగా ప్రజలు మనలను పొందిన ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా రావి సురేందర్ రెడ్డి చెప్పారు. ఆయన 92వ జయంతి సందర్భంగా అత్యున్న తమైనటువంటి ఈ అవార్డుకు ఎంపిక చేయడం తన అదృష్టం గా భావిస్తున్నానని చెప్పారు. 1952లో నిర్వహించిన మల్కి ఉద్యమం తదనంతరం 1969 లో సాగిన తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో జరిగినటువంటి ఉద్యమాలకు నాయకత్వం వహించినటువంటి కేశవరావు జాదవ్ అవార్డును అందుకోవడం తనకు మరింత స్ఫూర్తిని ఇస్తుందని చెప్పారు. తెలంగాణ ఉద్యమాన్ని 1998 నుంచి తెలంగాణ ప్రకటన వెలువడే 2014 వరకు తాను అనేక పోరాటాల్లో పాల్గొన్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన తాను ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలకు నాంది పలికినట్లు గుర్తు చేసుకున్నారు. అనేకమంది విద్యావేత్తలు, ప్రొఫెసర్లతో ఉద్యమ ఊపిరికి సంబంధించి చర్చలు జరిపిన విషయాన్ని కూడా ఆయన రోమింగ్ న్యూస్ తో మాట్లాడుతూ వివరించారు.

# మీడియా కార్పొరేషన్ కై డిమాండ్

## పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

## టీ ఎస్ జే యు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం





జనగామ, జనవరి 29: (రోమింగ్ న్యూస్) రాష్ట్రంలో దిగజారుతున్న నైతిక విలువలను కాపాడుతూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత ప్రాముఖ్యమైనదని, దీని కొరకు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ అంకిత భావంతో పనిచేస్తుందని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియనన్ (టీఎస్ జేయు) రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం అన్నారు. తెలంగాణ మీడియా పాలిసినీ ప్రకటిస్తూ, తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . తెలంగాణ భూమి పుత్రులైన పాత్రికేయులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఏమాత్రం అర్హత లేకుండా జర్నలిస్టు ముసుగులో ఉన్నవారికి ఇవ్వకూడదని అన్నారు. తమ జీవితాన్ని పత్రికా రంగానికి అంకితం చేసి, ప్రజల గొంతుకగా పనిచేస్తున్న నికార్సైన జర్నలిస్టులను గుర్తిస్తూ వారి నిస్వార్ధ సేవలను ప్రభుత్వం ఉపయోగించుకోవాలని అన్నారు . మరోవైపు జర్నలిస్టు స్కీమ్ లలో యూనియన్ల పాత్రను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్టరావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు ( స్థానిక పత్రికల ) సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ ను వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని ఆయన అన్నారు.

తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన బుధవారం జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడం లోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రమాణాలు చేసినప్పటికీ ఒక్కటి కూడా అమలుకు నోచు కోలేదని వందలాది చిన్న పత్రికలు ఎమ్పనెల్మెంట్ లేక ప్రభత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటి గురించి అన్ని విషయాలు స్పష్టంగా తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే వీటిని ఆదుకొని తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే పట్టించుకుని, ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న కొన్ని యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా కొంతమంది సీనియర్ జర్నలిస్టులు తమ వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాముఖ్యతను ఇచ్చుకుంటున్నారని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావుల నరేష్ తదితరులు పాల్గొన్నారు .

# టీఎస్‌జెయు జనగామ కమిటీ ఎన్నిక



## అధ్యక్షుడిగా నరేందర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్





జనగామ జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన ఎన్నికలలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టి ఎస్ జె యు) జనగామ జిల్లా కమిటీ గౌరవ సలహాదారుడిగా చీల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా ఎం. శివకుమార్, జిల్లా అధ్యక్షుడిగా ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా కొన్నే ఉపేందర్, ఉపాధ్యక్షులుగా గంగిశెట్టి మహేష్ కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల ఆంజనేయులు, వల్లాల మధు, సహాయ కార్యదర్శులుగా జీ.ప్రవీణ్ కుమార్, పీ.రాజు, గోవర్ధన్, సాగర్, కార్యవర్గ సభ్యులుగా చెల్లోజు నవీన్ చారి, పోచంపల్లి రజిత శ్రీనివాస్, గన్ను కార్తిక్, చిటుకుల అశోక్, ఓంకార్, సల్ల రవీందర్, ఎండి అఫ్రోస్, రమేష్ యాదవ్, మహిపాల్, తుంగ కౌశిక్ ఎన్నికయ్యారు.

# ఆందోళన కలిగిస్తున్న ట్రంప్ నిర్ణయాలు

## ఉద్యోగుల సంఖ్యను తగ్గించే యత్నాలు.. బై అవుట్‌ను ప్రకటిస్తూ మెమో విడుదల



వాషింగ్టన్,జనవరి29 : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను ప్రకటించింది. ఈమేరకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాల ను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓ నిర్ణయానికి రావాలని దానిలో వెల్లడించారు. ఉద్యోగాలు మానేద్దామని అనుకొని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు. కొవిడ్ తర్వాత చాలామంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పని చేస్తున్నారు. తాజాగా వారు వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. ఈ కార్యాలయాల్లో విధులకు హాజరుకావడం ఇష్టం లేని ఉద్యోగులు దీనిని ఎంచుకోవచ్చని చెబుతున్నారు. సుమారు 10-15శాతం మంది దీనిని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతంగా అమలైతే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. ఓవైపు ఫెడరల్ నిధులు, రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. చాలా స్థానిక సంస్థల ప్రభుత్వాలు, నాన్ ప్రాఫిట్ సంస్థలపై దీని ప్రభావం ఉండనుంది. గతేడాది చివరికి అమెరికాలో దాదాపు 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో ఇది 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చి సెంటర్ లెక్కల ప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12 ఏళ్లపాటు పని చేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్ది శాతం మంది ఆమోదించినా.. అది ప్రభుత్వ పాలన, ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అనుభవం ఉన్న ఫుడ్‌ఇన్‌స్పెక్టర్లు, నీటి పరీక్షల విభాగం, వైమానిక రంగం, నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గవచ్చని భావిస్తున్నారు. మరోవైపు అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంఎ÷-లాయిస్ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీ మాట్లాడుతూ దీనిని వాలంటరీ బైఅవుట్‌గానే చూడాలన్నారు.





# రైతులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు

**గతంలో రుణమాఫీ పేరుతో మోసం**

**రైతులపై రూ.11,145 కోట్ల మేర వడ్డీ భారం**

**బడ్జెట్‌లో రూ.72 వేల కోట్ల నిధులు కేటాయించాం**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 29 :** రైతులకు సంబంధించి బిఆర్ఎస్‌కు ఏనాడు చిత్తశుద్ధి లేదని, గతంలో వారు చేసిన రుణమాఫీ వ్యవహారమే ఇందుకు నిరదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇప్పుడు అది మరచి పోయి తమను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. భూమికి, విత్తనానికి మధ్య ఎలాంటి బంధం ఉందో.. రైతులతో కాంగ్రెస్ పార్టీకి అలాంటి బంధమే ఉ ందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని కూడా ఏకకాలంలో చేయలేదని.. తద్వారా రైతులపై రూ.11,145 కోట్ల మేర వడ్డీ భారం పడిందన్నారు. గతంలో నాట్లు వేసే సమయం కాదు.. కోతల సమయానికి కూడా రైతుబంధు అందించలేదని విమర్శించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విశ్వసించే ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72 వేల కోట్ల నిధులు వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయించినట్లు తుమ్మల చెప్పారు. 'పదేళ్ల భారాస పాలనలో తెలంగాణ రైతులు పడిన ఇబ్బందులు గమనించాం. వారి కన్నీరు తుడవడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రైతు రుణమాఫీ చేశాం. వరికి బోనస్.. మా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. సాగు చేసే రైతులకు నిజమైన భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు ప్రారంభించాం. గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నాం. రైతును రాజును చేసేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

# మనవడిని రెచ్చగొట్టిన నాయనమ్మ..

**సూర్యాపేట పరువు హత్య కేసులో విస్తుపోయే నిజాలు**




**సూర్యాపేట, జనవరి 29 :** రాష్ట్రంలో సంచలన సృష్టించిన సూర్యాపేట పరువు హత్య కేసులో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటిని హత్య చేసి మృతదేహాన్ని కారు డిక్కీలో వేసుకుని రాత్రి 8 గంటల పాటు నిందితులు షికారు చేశారు. పరువు హత్యకు భార్గవి నానమ్మే ప్రతీకారమే కారణమని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కృష్ణను హత్య చేసేందుకు నిందితులు రెండు నెలల క్రితమే ప్లాన్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. సూర్యాపేటకు చెందిన కృష్ణ అలియాస్ మాలబంటి, పిల్లలమర్రికి చెందిన నవీన్ ఇద్దరి సాధారణ పరిచయమే ఉంది. నవీన్ సోదరి భార్గవిని ఓ యువకుడు లైంగికంగా వేధించాడు. దీంతో నవీన్.. కృష్ణ సహాయంతో ఆ యువకుడిని బెదిరించారు. ఆ తర్వాత నవీన్.. కృష్ణలిద్దరూ స్నేహితులుగా మారారు. కృష్ణ తరుచూ పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి వస్తూపోతూ ఉండేవాడు. ఇదే క్రమంలో భార్గవి, కృష్ణలు ప్రేమలో పడ్డారు. అయితే భార్గవికి ఓ ప్రభుత్వ ఉ ద్యోగికి ఇచ్చి పెళ్లి చేసేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఇంతలోనే భార్గవి, కృష్ణలు ఆరు నెలల క్రితం ఇంటి నుంచి పారిపోయి స్నేహితుల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. భార్గవి గౌడ కులానికి చెందిన యువతి కాగా, కృష్ణ ఎస్సీ వర్గానికి చెందినవాడు. అయితే వీరి కులాంతర ప్రేమ వివాహాన్ని భార్గవి కుటుంబ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. కొన్ని నెలలుగా తన కుమారుడు, మనుమళ్లను భార్గవి నానమ్మ బుచ్చమ్మ రెచ్చగొడుతోంది. స్నేహితుడుగా వచ్చి తన సోదరిని ప్రేమ పేరుతో పెళ్లి చేసుకోవడాన్ని నవీన్ జీర్ణించుకోలే కృష్ణపై రగిలిపోయాడు. దీనికి తోడు భార్గవి ఇంట్లో ఆధిపత్యాన్ని చలాయించే నానమ్మ బుచ్చమ్మ కూడా నవీన్‌ను మరింత రెచ్చగొట్టింది. కృష్ణ అలియాస్ మాలబంటిని హత్య చేసేందుకు రెండు నెలల క్రితమే పథకం వేశాడు నవీన్. తాళ్లగడ్డకు చెందిన మహేశ్ తోపాటు నల్గొండకు చెందిన యువకుడి సాయాన్ని నవీన్ తీసుకున్నాడు. ఈ ప్లాన్ లో భాగంగానే కృష్ణతో మహేశ్ స్నేహం చేస్తున్నట్లు నటించాడు. కృష్ణను హత్య చేసే పథకాన్ని జనవరి 19వ తేదీన అమలు చేయాలని చూసినా సాధ్యం కాలేదు. చివరికి జనవరి 27వ తేదీ ఆదివారం రాత్రి కాపు కాసి హతమార్చారు. స్నేహితుడు బైరు మహేష్ ఫోన్ చేయడంతో కృష్ణ ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. సూర్యాపేట శివారులో ఉన్న మహేష్ వ్యవసాయ పొలం వద్ద కృష్ణను నవీన్, మహేష్ మరో నలుగురు కలిసి ఉరి వేసి హత్య చేశారు. రాత్రంతా కారులో మృతదేహంతో షికారు. కృష్ణ మృతదేహాన్ని ఎక్కడ పడవేయాలో తెలియక కారు డిక్కీలో వేసుకుని రాత్రివేళ 8 గంటల పాటు ఆరుగురు నిందితులు తిరిగారు. హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని కారులో ఆత్మకూర్(ఎస్) మండలం పాత సూర్యాపేటలో బంధువుల ఇంటి వద్ద ఉన్న బుచ్చమ్మకు చూపించి సంతృప్తి పరిచారు. అనంతరం నల్గొండలో ఉన్న మరో మిత్రుడికి డెడ్ బాడీని చూపారు. మృతదేహాన్ని నల్గొండ పరిసరాల్లోనే వదిలేయాలని భావించినా సాధ్యం కాక తిరిగి సూర్యాపేటకు తీసుకొచ్చారు. చివరికి పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాల్వకట్టపై మృతదేహాన్ని వదిలేసి నిందితులందరూ పరారయ్యారని పోలీసులు తెలిపారు. భార్గవి నానమ్మ బుచ్చమ్మ తోపాటు సోదరుడు నవీన్, మహేష్ లతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో ఈ పరువు హత్య కేసులో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి.

# ఆయిల్‌పాం సాగులో తెలంగాణ నంబర్ వన్ కావాలి

**లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్ పాం సాగు చేపట్టాలి**

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్, జనవరి 29 :** ఆయిల్ పాం సాగులో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో ఉ ంచాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో ఆయిల్ పాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్ పాం సాగు చేపట్టలన్నారు. ఈ సంవత్సరంలో 16,729 ఎకరాలలో ఆయిల్ పాం సాగు చేపట్టగా, మార్చిలోగా 19,271 ఎకరాలలో ఆయిల్ పాం సాగయ్యేటట్టు చర్యలు తీసుకొని, లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఆయిల్ పాం గెలల ధర కూడా పెరిగినందున రైతులను ఆయిల్ పాం సాగు వైపు ప్రోత్సహించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టలన్నారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పాం ప్రాసెసింగ్ యూనిట్ జూన్ 1 కల్లా పూర్తి చేసి, ఆయిల్ పాం గెలల ప్రాసెసింగ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బీచ్ పల్లి, కల్లూరు గూడంలలో ప్రాసెసింగ్ ప్యాక్టరీల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ చేపట్టి, పనులు ప్రారంభించాలన్నారు. దీనివలన ఆయిల్ పాం సాగు చేపడుతున్న కొత్త జిల్లాలలో రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు, కొత్త రైతులు ముందుకు రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా సంస్థకు ప్రభుత్వం కేటాయించిన భూములను సంస్థ పేరు మీదకు మార్చుకొని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్పోరేట్ సంస్థ మాదిరిగా పనిచేసేందుకు కార్పోరేట్ మోడల్లో వివిధ విభాగాలకు నిపుణత కలిగిన సిబ్బందిని నియమించుకునేట్టుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను రైతులకు మరియు పవర్ లూమ్ పరిశ్రమకు అందించాలని సెస్ అధికారులను మంత్రి గారు ఆదేశించారు. అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను అందుబాటులో ఉంచుకొని, సమస్య వచ్చిన వెంటనే మార్చి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ నియమాల ప్రకారం సంస్థను నడిపించాలన్నారు. సంస్థ సిబ్బంది ప్రజాప్రతినిధులను కలుపుకొని వారి సూచనల మేరకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలన్నారు. ఈ పథకమును త్వరితగతిన అమలు చేయుటకు నేత కార్మికులకు అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మరమగ్గాల యూనిట్లకు 25 యూనిట్ల వరకు 50శాతం విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలని, యారన్ డిపో ద్వారా ఆసాములకు మాత్రమే నూలు పంపిణీ చేయాలని ఆదేశించినారు. ఆసాములకు నూలుకు అవసరమగు పెట్టుబడిని బ్యాంకుల ద్వారా అందజేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా ఆసాములు ఇతరుల మీద ఆధారపడకుండా స్వయంగా నూలు కొనుగోలు చేయడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. యారన్ డిపో లో నూలు స్టాకులను పెంచి నూలు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఇప్పటిదాకా తమకు కావాల్సిన వస్త్ర ఇండెట్లు టెస్కో కు సమర్పించడం లేదో ఆయా శాఖలు మీద చర్యలు తీసుకొనుటకు, చేనేత సహకార సంఘాలకు మరియు పవర్ లూమ్ సంఘాలకు టెస్కో ద్వారా చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశాలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు , సహకారశాఖ డైరెక్టర్ ఉదయ్ కుమార్ , హార్టికల్చర్ డైరెక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విదేశీ అమ్మాయిలతో వ్యభిచారం

**దాడి చేసి పట్టుకున్న ఎస్‌వోటి పోలీసులు**



హైదరాబాద్, జనవరి 29 : హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో సెక్స్ రాకెట్ గుట్టు రట్టు అయ్యింది. గౌలిదొడ్డి టీఎన్జీఓస్ కాలనీలో ఓ యువకుడు.. ఫారిన్ అమ్మాయిలతో వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. కెన్యా, టాంజానియా, బ్యాంకాక్ అమ్మాయిలతో వ్యభిచారం నడుపుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు దాడులు చేశారు. కాలనీలోని వ్యభిచార గృహంపై మాదాపూర్ ఎస్ఓటీ, హెచ్ టీఎఫ్ అధికారులు కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించి.. 9 మంది ఫారిన్ అమ్మాయిలను అదుపులోకి తీసుకున్నారు.విషయం తెలుసుకున్న నిర్వాహకుడు పోలీసులకు దొరకకుండా పరారయ్యాడు. దీంతో పోలసులు అతడి కోసం గాలింపు చర్యలు చేప్టటారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మోగిన ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి

నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్-నిజామాబాద్, ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక ఈ జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. మెదక్ -నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది.

ఎన్నికల షెడ్యూల్ ఇలా ఉంది. నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3న వెలుబనుండగా, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 10, నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 13 వరకు ఉంటుంది. పోలింగ్ ఫిబ్రవరి 27 (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) జరుగుతాయి. ఓట్లను మార్చి 3వ తేదీని లెక్కించి విజేతలను ప్రకటిస్తారు.



# ఆన్‌లైన్ మోసల గుట్టురట్టు

**8 రాష్ట్రాల్లో ఆపరేషన్‌తో బట్టబయలు**

**దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు**

**తెలంగాణలో 74 .. హైదరాబాద్‌లో 33 కేసులు**

**మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు**

**కొన్ని కేసుల్లో బ్యాంకు ఉద్యోగులే నిందితులు**

**వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సివి ఆనంద్**



హైదరాబాద్, జనవరి 29 : అమాయకులను టార్గెట్ చేసుకుని ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ఎనిమిది రాష్ట్రాల్లో ఈ ఆపరేషన్ జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లో సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు కాగా.. వాటిలో తెలంగాణలో 74 కేసులు.. హైదరాబాద్‌లో 33 కేసులు నమోదు అయినట్లు వివరించారు. ఈ ఆన్‌లైన్ మోసాల కారణంగా.. రూ. 88.3 కోట్ల మేర బాధితులకు నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ఈ కేసుల్లో మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేశామని వెల్లడించారు. ఈ కేసులో ముగ్గురు కీలక సూత్రదారులు ఉన్నారన్నారు. ముంబైకి చెందిన చెందిన జునైద్ నగదును.. క్రిప్టో కరెన్సికి మారుస్తున్నాడని వివరించారు. ఆ క్రమంలో డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు వైద్యులు మోసపోయారని విశదీకరించారు. గుర్తు తెలియని యాప్స్, గ్రూప్స్‌లో చేరవద్దంటూ ప్రజలకు సీవీ ఆనంద్ సూచించారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్‌తో జాగ్రత్తగా ఉ ండాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక సైబర్ క్రైం విషయంలో అవగాన చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ సుప్రీంకోర్టు పేరుతో ఫేక్ ఆర్డర్ తయారు చేశారన్నారు. అలాగే మీ కేసు క్లోజ్ చేస్తాం నగదు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేయడంతో.. మూడు కోట్ల ఎఫ్‌డీలను నిందితులకు చెల్లించారని తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇక ఈ వ్యవహారంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సైతం సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి అన్ని బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు సైతం హాజరయ్యారని వివరించారు. అయితే సైబర్ క్రైం అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని బ్యాంకు అధికారులకు ఆయన సూచించారు. దీనిపై ఓ కమిటీ ఏర్పాటు చేశామని.. ఆ నివేదిక అందజేసిన వెంటనే చర్యలు చేపడతామని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఇక నిందితులు మూడు రకాల సైబర్ క్రైమ్‌కు పాల్పడ్డారని వివరించారు. ఇందులో 52 మంది నిందితుల ప్రమేయం ఉందన్నారు. అలాగే ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. ఫేస్ బుక్ బ్రౌజింగ్‌తోపాటు వాట్సప్ గ్రూప్ ద్వారా నిందితులు ఆకర్షిస్తున్నారన్నారు. వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని రూ. 93 లక్షల ట్రేడింగ్ ఫ్రాడ్ చేశారన్నారు. మరో బాధితుడు అయితే.. రూ. 2.06 లక్షల మేర విడతల వారీగా నగదు కోల్పోయాడన్నారు. అనీషా యాప్ ద్వారా వాట్సప్ గ్రూప్‌లో ఇన్వెస్ట్ చేసి మోసపోయాడరన్నారు. మ్యూల్ అకౌంట్ ఓపెన్ చేసి.. బ్యాంకు అధికారుల సహకారంతో ఫ్రాడ్ చేస్తున్నారని చప్పారు. విద్యావంతులు సైతం మోసపోతున్నారని చెప్పారు. గతేడాది రూ. 3, 500 కోట్లు సైబర్ క్రైమ్ ద్వారా మోసం జరిగిందని వివరించారు. అయితే ఈ కేసుల్లో కేవలం 13 శాతం మేరకే రికవరీ అయిందన్నారు. సైబర్ క్రైమ్‌లో నగదు రికవరీ కావడం చాలా కష్టమనన్నారు. అయితే ఈ మోసాలపై అవగాహనం చాలా ముఖ్యమన్నారు. నిందితులు ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందిన వ్యక్తులు కావడంతో.. ఈ కేసులు దర్యాప్తు చేయడం చాలా కష్టతరంగా మారుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.

# అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

**సిఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ**



హైదరాబాద్,జనవరి 29 : రాష్ట్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారుణమని కేంద్రవ మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు.'40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బ్జడెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం. ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీతనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి' అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు.

జనరల్

GENERAL

ప్రతి అక్షరం - ప్రజల కోసం

రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

గురువారం 30 జనవరి 2025






# కేటీఆర్, హరీశ్‌రావు నా కాలిగోటికి కూడా సరితూగరు



**హైదరాబాద్, జనవరి 29 :** బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బుధవారం గాంధీభవన్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్, హరీష్ రావులు తన కాలి గోటికి కూడా సరిపోరని, కేటీఆర్ పనికిరాని వ్యక్తి అని, పనికి రాని మాటలు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఉన్నరా.. బండి సంజయ్ ఉన్నరా.. అని ప్రశ్నించారు. గద్దర్‌కు అవార్డ్ ఇస్తే తప్పేంటని నిలదీశారు. కాంగ్రెస్ మీటింగ్‌లో పల్లీలు, ఐస్ క్రీంలు అమ్ముకునేంత మంది కూడా కేటీఆర్ మీటింగ్‌కు రాలేదని ఎద్దేవా చేశారు. నల్లగొండలో టీ హాబ్‌కు తాళం వేసిందే కేటీఆర్ అని అన్నారు. కేటీఆర్‌పై ఉన్న అవినీతి ఆరోపణలు తనపై లేవని అన్నారు. కేసీఆర్ లా తాను ఎలక్షన్, కలెక్షన్ చేయలేదన్నారు. ప్రతిపక్ష నేత పదవి కోసం హరీష్ రావు, కేటీఆర్ కత్తులతో పొడుచుకుంటున్నారన్నారు. ప్రతిపక్ష నేతగా భట్టి పాదయాత్ర చేసి, ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని, కేసీఆర్ బడ్జెట్ సెషన్‌కు వస్తారో.. రారో చెప్పాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. చాల రోజుల గ్యాప్ తర్వాత ముఖాముఖీ కార్యక్రమం జరుగుతోంది. ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల నుండి మంత్రి వినతి పత్రాలు స్వీకరిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం గాంధీ భవన్‌కు చాలా మంది వస్తున్నారు. కాగా తెలుగు సినీ ఇండస్ట్రీకి తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం డబ్బింగ్ థియేటర్ నిర్వాహకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సినీ కళాకారులు, కార్మికుల శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తున్నామని, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన వద్దకు వచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. దేశంలోనే తెలుగు సినీ పరిశ్రమకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని, వాటిని మరింతమెరుగుప్పుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. సినిమా ఇండస్ట్రీని మరింత విస్తరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. త్వరలోనే వాటి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేంద్ర, సినీ నిర్మాతల మండలి ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ సెక్రటరీ అనుపమ రెడ్డి, ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్ బొల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడతలో 72వేల ఇందిరమ్మ ఇళ్లు

### వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలన్న మంత్రి



హైదరాబాద్,జనవరి 29 : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక నుంచి బిల్లుల చెల్లింపు వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వినియోగిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మొదటి విడతలో మంజూరైన 72 వేల ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావులేకుండా లబ్ధిదారులకు మేలు చేకూరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపులను ఎక్కడి నుంచైనా నిరంతరం పర్యవేక్షించడానికి ఏఐని వినియోగించాల న్నారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్ ద్వారా సర్వే చేసినట్లు మంత్రి వివరించారు. మొబైల్ యాప్ సర్వే వివరాలను క్లౌడ్ ఆధారిత ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో సరిపోల్చి.. అనర్హులను గుర్తించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రజాసంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం

### అధికారులకు మంత్రి పొంగులేటి సూచన

హైదరాబాద్, జనవరి 29 : రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కోసం, తద్వారా లబ్ధిపొందడం కోసం విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సమాచార పౌర సంబంధాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రూపొందించిన 2025 సంవత్సర నూతన క్యాలెండరును మంత్రి హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరణ చేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్, డి.యస్. జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

## పాక్ ఉగ్రవాదులతో వరంగల్ వాసికి లింక్

### జక్రియాను చెన్నైలో అరెస్ట్ చేసిన పోలీసులు




**వరంగల్, జనవరి 29 :** వరంగల్‌లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్‌లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

# జడలు విప్పుతున్న అంతుచిక్కని వ్యాధి

### వాంతులు విరేచనాలతో పెరుగుతున్న రోగుల సంఖ్య

### ఆస్పత్రలకు క్యూ కడుతున్న జనాలు



**పుణె, జనవరి 29 :** పూణెలో అంతుచిక్కని వ్యాధి రోజురోజుకీ జడలు విప్పుకుని వికృతంగా మారుతుంది. వాంతులు, విరుచనాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న రోగులు క్రమంగా పక్షవాతం బారీన పడుతున్నారు. అయితే ఈ వ్యాధి ఎటునుంచి వ్యాపిస్తుందో ఇంత వరకు అధికారులు గుర్తించలేకపోయారు. దీంతో ఇప్పుడు సర్వత్రా ఆందోళన నెలకొంది. కొందరు నీటి ద్వారా అని చెబితే.. మరికొందరు పచ్చి మాంసం ద్వారా అని చెబుతున్నారు.. ఏడాది జనవరి మధ్యలో పూణేలోని కిర్కత్‌వాడి ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల మహిళ పక్షవాతానికి గురై పూణెలోని హాస్పిటల్‌లో చేరింది. పూణేలోని సిన్హాగడ్ రోడ్‌కు సమీపంలోని వారి టౌన్‌షిప్‌లో వారం రోజుల క్రితం డయేరియాతో బాధపడుతున్న మహిళ ఉన్నట్లుండి నడుం కింది భాగంలో తిమ్మిరి, చివరికి పక్షవాతానికి గురైనట్లు బాధిత మహిళ భర్త వైద్యులకు తెలిపాడు. ఆ తర్వాత టౌన్‌షిప్‌లోని మరో ముగ్గురు ఇదే లక్షణాలతో ఆసుపత్రిలో చేరారు. ఈ నలుగురు రోగులకు ఉః∼ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొదటి రోగి మల నమూనా పరీక్షలో క్యాంపిలోబాక్టర్ జెజుని అనే వ్యాధికారక బ్యాక్టీరియాను వైద్యులు గుర్తించారు. క్యాంపిలోబాక్టర్ జెజుని అనేది కలుషితమైన నీరు, పచ్చి పాలు, కలుషితమైన మాంసం ద్వారా వ్యాపించే బ్యాక్టీరియా. జనవరి నెలారంభం నుంచి ఇదే నగరంలో 110 గులియన్-బారే సిండ్రోమ్ అనుమానిత కేసులు నమోదయ్యాయి. పూణేకు చెందిన రోగి సోలాపూర్‌లో సిండ్రోమ్‌కు చికిత్స పొందుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా ఆదివారం మరణించాడు. పూణేలో మరో 13 మంది రోగులు వెంటిలేటర్ సపోర్టుతో చికిత్స పొందుతున్నారు. మొత్తం రోగులలో 20 తొమ్మిదేళ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలు కూడా ఉన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ద్వారా స్టూల్ శాంపిల్స్‌ను పరీక్షించిన 44 మంది రోగులలో, ఐదుగురికి క్యాంపిలోబాక్టర్ జెజుని ఇన్‌ఫెక్షన్లు ఉండగా, 14 మందికి నోరోవైరస్ ఉన్నట్లు కనుగొన్నారు. నోరోవైరస్ ఒక వ్యక్తి నుంచి మరొకరికి ప్రత్యక్షంగా తాకడం, గాలి ద్వారా వ్యాపిస్తుంది. రెండు వ్యాధికారకాలు జ్వరం, కడుపు నొప్పి, విరేచనాలు కలిగిస్తాయి. రెండు మూడు రోజుల తర్వాత ఈ లక్షణాలు తగ్గుతాయి. ఆ తర్వాత మూడు రోజులు లక్షణరహితంగా ఉంటారు. ఇది క్రమంగా తిమ్మిరిగా మారి పక్షవాతానికి దారి జీబీఎస్ వ్యాధిగా అభివృద్ధి చెందుతుందని.. ఇన్‌ఫెక్షియస్ వ్యాధుల నిపుణుడు డాక్టర్ అమిత్ ద్రావిడ్ తెలిపారు. సిండ్రోమ్‌లో రోగుల రోగనిరోధక వ్యవస్థ, నరాల కణాలపై దాడి చేస్తుంది. ఇది వ్యాధికారక జీవిని యాక్టివ్ చేయడం వల్ల పక్షవాతం, తిమ్మిరి, బలహీనతకు దారితీస్తుంది. ఇది రోగి ఒంట్లో రోజులు, సంవత్సరాలు కూడా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఇది మరణానికి కారణమవుతుంది. ప్రస్తుతం పూణేలో క్యాంపిలోబాక్టర్, నోరోవైరస్ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి తీవ్రంగా ఉంది. జా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ స్టేట్స్ ప్రకారం.. క్యాంపిలోబాక్టర్ సోకిన ప్రతి వెయ్యి మంది రోగులలో ఒకరికి ఉªS సిండ్రోమ్ అభివృద్ధి అవుతుందని, అయితే నోరోవైరస్ విషయంలో ఈ మార్పు కాస్త అరుదుగా ఉంటుందని

పేర్కొంది. అయితే క్యాంపిలోబాక్టర్, నోరోవైరస్ ఇన్ఫెక్షన్ల మూలాలు మాత్రం ఇంకా కనుగొనలేదని, ఆరోగ్య బృందాలు ప్రతిరోజూ ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నాయని అధికారులు తెలిపారు. పూణేలో జనవరి 9న మొదటి కేసు నమోదైంది. ఆదివారం నాటికి 88 మంది రోగులు పూణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, 15 మంది పక్కనే ఉన్న పింప్రి చించ్‌వాడ్‌లో, ఏడుగురు సమీప గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిలో ఈ వ్యాధి లక్షణాలు కనిపించి నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. పట్టణ నివాసాలు, గ్రామాలు, వ్యవసాయ భూమి, పౌల్ట్రీ ఫామ్‌లు ఉన్న ప్రాంతాల్లో అధిక కేసులు నమోదవుతున్నాయి. ఒక్క సింహాగడ్ రోడ్‌లోని జీబీఎస్ రోగులలో అరవై శాతం మంది డయేరియాతో బాధపడుతున్నారని రాష్ట్ర ఆరోగ్య తెలిపింది. కలుషితమైన నీరు, బహుశా పౌల్ట్రీ ఫామ్‌లు మానవ నివాసాలకు దగ్గరగా ఉండటం వల్ల ఈ అంటువ్యాధులు వ్యాపిస్తున్నట్లు ఓ అధికారి అభిప్రాయపడ్డారు. క్యాంపిలోబాక్టర్ జెజుని సోకిన ప్రతి లక్ష మంది రోగులలో 0.3 మంది ఉః∼ను అభివృద్ధి చెందుతుందని, పూణేలో ఇన్ఫెక్షన్లు లక్ష కంటే ఎక్కువ ఉండవచ్చని అధాకారులు భావిస్తున్నారు. ఎందుకంటే పూణెలో ఇప్పటికే పలు ఆస్పత్రుల్లో డయేరియాలో బాధపడుతున్న రోగులు ఇబ్బడిముబ్బడి గా ఉన్నారు. ప్రభావిత ప్రాంతంలోని 64,238 మందిని డోర్-టు డోర్ సర్వే చేయగా జనవరి 25 వరకు 124 అతిసార కేసులు గుర్తించారు. నగరం మొత్తంలో మరిన్ని కేసులు ఉండొచ్చని భావిస్తున్నారు. ఇక ఉః∼ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి నేపథ్యలో మహారాష్ట్ర ప్రభుత్వం ఉచిత వైద్యం అందించేందుకు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే.

## ఇస్రో వందో రాకెట్ ప్రయోగం

### దేశానికి గొప్ప విజయం : హరీశ్‌రావు



**హైదరాబాద్,జనవరి 29 :** ఇస్రో వందో ప్రయోగం విజయవంతంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో వందో రాకెట్ ప్రయోగం భారతదేశానికి ఒక గొప్ప విజయమని ప్రశంసించారు. జీఎస్ఎల్‌వీ-ఎఫ్15 రాకెట్.. ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని తెలిపారు. ఎన్వీఎస్-02 ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ అని.. దీంతో మన సైంటిస్టుల ప్రతిభ అని పేర్కొన్నారు. దేశానికి గర్వకారణమైన రోజు ఇవాళ అని హరీశ్‌రావు ప్రశంసించారు. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు(నావిగేషన్, ముఖ్యంగా నౌకాయానం) అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది.

## ప్రధాని తాగే నీళ్లల్లో విషం కలుపుతారా


### ఆప్ నేత కేజ్రీవాల్ తీరుపై మండిపడ్డ మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 29 :** ప్రధాని తాగే నీళ్లలో హరియాణాలోని భాజపా ప్రభుత్వం విషం కలుపుతుందా..? అని మోడీ ప్రశ్నించారు యమునా నదిని ఉద్దేశపూర్వకంగా హరియాణా విషపూరితం చేస్తోందంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ఎన్నికల వేళ.. ఈ వ్యాఖ్యలు ఆప్, హరియాణాలోని భాజపా ప్రభుత్వానికి మధ్య వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో దేశ రాజధానిలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆమ్‌ఆద్మీపార్టీపై ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. 'దిల్లీ మాజీ ముఖ్యమంత్రి హరియాణా ప్రజలపై అసహ్యకరమైన ఆరోపణలు చేశారు. ఓటమి భయంతో 'ఆపద' (ఆప్) నేతలు ఆందోళన చెందుతున్నారు. హరియాణా, దిల్లీలో నివసించే ప్రజలు ఒకరు కాదా..? హరియాణా ప్రజల బంధువులు దేశ రాజధానిలో లేరా..? తమ సొంత ప్రజలు తాగే నీటిని విషపూరితం చేస్తారా..? హరియాణా పంపుతున్న నీరు దిల్లీలో ప్రతిఒక్కరు వినియోగిస్తున్నారు. అందులో ఈ ప్రధాని కూడా ఉన్నారు' అని కేజ్రీవాల్ వ్యాఖ్యలను మోదీ (ఓనీటతి) తీవ్రంగా ఖండించారు. అలాగే దిల్లీలో కాంగ్రెస్, ఆప్ పాలనపై విమర్శలు చేశారు. 'ఆ రెండు పార్టీలు 25 సంవత్సరాలు దిల్లీని పాలించాయి. కానీ ప్రజల సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. ట్రాఫిక్ జామ్స్, నీళ్లు నిలవడం, కాలుష్యం.. ప్రతి సమస్యా అలాగే ఉంది. మీ ఓటు మాత్రమే వీటి నుంచి విముక్తి కలిగించగలదు. 11 ఏళ్లపాటు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలి. 25 సంవత్సరాల భవిష్యత్తు ప్రణాళికను వేయాలి. 25 సంవత్సరాలు ఆ రెండు పార్టీల పాలన చూశారు. ఇప్పుడు కమలానికి ఓ అవకాశం ఇవ్వండి' అని ఓటర్లను కోరారు.

## కోర్టు తీర్పును వక్రీకరించి ప్రచారం చేశారు

### ఎక్స్ వేదికగా జానిమాస్టర్ ట్వీట్



**హైదరాబాద్, జనవరి 29 :** టాలీవుడ్ టాప్ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారారు. జూనియర్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో అరెస్టై.. బెయిల్‌పై బయటకొచ్చిన ఆయన.. తాజాగా సంచలన ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు సెన్సేషనల్‌గా మారింది. సోషల్ మీడియాలో పోస్ట్ ఎవరిని ఉద్దేశించి చేశారు.. ఆయన అంతలా రియాక్ట్ అవడానికి కారణం ఏంటి ఈ కథనంలో తెలుసుకుందాం. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న జానీ మాస్టర్.. కొన్నాళ్లు జైలు జీవితం గడిపారు. ఆ తరువాత బెయిల్‌పై బయటకొచ్చారు. కానీ, ఈ వ్యవహారంతో జానీ మాస్టర్ స్టార్ డమ్ మొత్తం కొలాప్స్ అయిపోయింది. బాధిత యువతి 'మా' అసోసియేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతో.. 'మా' అసోసియేషన్ ఆయనపై చర్యలు తీసుకుంది. డ్యాన్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్‌ని తొలగించింది. ఆ తరువాత నేషనల్ అవార్డ్ సైతం వెనక్కి తీసుకున్నారు. అయితే, జానీ మాస్టర్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిన క్రమంలో మా అసోసియేషన్ కొత్త అధ్యక్షుడి కోసం ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలపై జానీ మాస్టర్ కోర్టును ఆశ్రయించారు. ఇక్కడ కూడా జానీ మాస్టర్‌కు ఎదురు దెబ్బ తగిలింది. పిటిషన్‌ను కొట్టేసింది. ఈ క్రమంలో సినీ పరిశ్రమకు చెందిన పలువురు కోర్టు తీర్పును వక్రీకరించి ప్రచారం చేస్తున్నారంటూ జానీ మాస్టర్ రియాక్ట్ అయ్యాడు. వారి తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## యూజీసీ కొత్త నిబంధనలను వ్యతిరేకిస్తున్నాం

### రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్టారెడ్డి

**హైదరాబాద్, జనవరి 29 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాలు, పదోన్నతులు, ఉపకులపతుల ఎంపికకు సంబంధించిన తదితర అంశాలపై యూజీసీ జారీ చేసిన ముసాయిదాను వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి బాలకృష్టారెడ్డి తెలిపారు. ఈ మేరకు తాజాగా ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఉపాధ్యక్షుడు పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల వీసీల నియామకాన్ని కేంద్రం తన చేతుల్లోకి తీసుకోవడం సరికాదన్నారు. 90 శాతానికిపైగా బడ్జెట్ ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా ఉపకులపతులను కేంద్ర ప్రభుత్వం ఎలా నియమిస్తుందని ప్రశ్నించారు. ప్రొఫెసర్‌గా కనీసం పదేళ్ల సర్వీస్ కూడా లేకుండా ఏ రంగంలోని వారినైనా వీసీగా నియమించేలా యూజీసీ నిబంధనలు మార్చడం సరికాదన్నారు. పదోన్నతులకు కేర్ జర్నళ్లలో పరిశోధనా వ్యాసాలు ప్రచురించాలని గతంలో చెప్పిన యూజీసీ ఇప్పుడు దాన్ని ఎత్తివేయడం ఏంటని విమర్శించారు. వీటిపై అధ్యయనం చేసి, త్వరలో సీఎం రేవంత్‌రెడ్డికి నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో అన్ని యూనివర్సిటీలు యూజీసీ నిబంధనలతో విభేదించాలని పిలుపునిచ్చారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు స్వశక్తిపై నిలబడేలా జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో సరికొత్త మార్పులకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. దీనిలో భాగంగా 2017లో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వృత్తి విద్య కోర్సులను మళ్లీ పట్టాలెక్కించే పనిలో పడింది కూటమి సర్కార్. వీటిని పాఠశాల స్థాయి నుంచే నేర్పిస్తే భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ పేరుతో పలు రంగాల్లో ప్రత్యేక శిక్షణగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
30 జనవరి
2025





# పీజీ వైద్య విద్యలో స్థానిక కోటా రద్దు

**ఎక్కడైనా చదువుకునే అవకాశం ఉండాల్సిందే**

**స్థానికత రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం వ్యాఖ్య**



**న్యూఢిల్లీ,జనవరి 29 :** వైద్యవిద్యలో నివాస ఆధారిత కోటాను సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాష్ట్ర కోటా కింద పీజీ సీట్ల కేటాయింపులో అనుసరిస్తున్న ఈ పద్ధతి రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంచేసింది. ఈ మేరకు బుధవారం ముగ్గురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 'మనకు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు ఉంది. దేశంలోని ఏ విద్యాసంస్థలోనైనా చదువుకునే హక్కును రాజ్యాంగం ప్రసాదిం చింది. మనమంతా భారత్ భూభాగంలో నివసిస్తున్నాం కాబట్టి ఏ ప్రావిన్స్, ఏ రాష్ట్ర నివాసం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఉ ద్యోగం, వ్యాపారం చేసుకోవడానికి దేశంలో ఎక్కడైనా ఉండే హక్కు ఉంది. అలాగే చదువుకునే హక్కు కూడా' అని ధర్మాసనం వెల్లడించింది. నిర్దిష్ట రాష్ట్రంలో నివసించేవారి విషయంలో రిజర్వేషన్ల గురించి ఆలోచించవచ్చని, అయితే అది అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల వరకే అని వ్యాఖ్యానించింది. ఆ తర్వాత ఉన్నతవిద్యా కోర్సుల విషయంలో నివాస ప్రాంతాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే.. ఆర్టికల్ 14ను ఉల్లంఘించినట్లే అవుతుందని పేర్కొంది. అయితే ఇప్పటికే జారీ అయిన నివాస ఆధారిత రిజర్వేషన్లకు ఈ తీర్పు వర్తించదని పేర్కొంది. పీజీ మెడికల్ కోర్సులకు నివాస ఆధారిత

రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని గతంలో పంజాబ్-హరియాణా కోర్టు తీర్పు ఇచ్చింది. దీనిని పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఇద్దరు సభ్యుల ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది. అయితే కేసు ప్రాముఖ్యత దృష్ట్యా దానిని ముగ్గురు సభ్యుల ధర్మాసనానికి సిఫారసు చేసింది. ఈక్రమంలోనే తాజా తీర్పు వెలువడింది.

# క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యం

**నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం**

**రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు**

**సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి**



న్యూఢిల్లీ,జనవరి 29 : క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణం గా 2024-25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సిహిస్తుందని మంత్రి చెప్పారు. మన దేశంలో, ఆఫ్‌షోర్ ప్రదేశాల్లో కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ మిషన్‌ను చేపట్టనుంది. అరుదైన ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఈ రంగంలో దేశ స్వావలంబనను సాధించడమే ఈ మిషన్ లక్ష్యమన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ తరహా వనరులు అధికంగా ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచడంతో పాటు దేశీయంగా అరుదైన ఖనిజ నిల్వల్ని అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, సి హెచ్‌వీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధర లీటర్‌కు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. అలాగే, బి హెవీ మొలాసిస్ నుంచి ఉ త్పత్తి చేసే ఇథనాల్, చెరకు రసం/చక్కెర/చక్కెర సిరప్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపాలన్న లక్ష్యానికి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం చెల్లిని చంపిన అన్న

**అమరావతి, భద్రాచలం, జనవరి 29 :** కనురెప్పే కాటేసింది.. రక్షించాల్సిన సోదరుడే కర్కశంగా చంపేశాడు.. అదీ ప్లాన్ చేసి మరీ హత్య చేసి యాక్సిడెంట్‌గా చిత్రీకరించాడు. చివరకు పోలీసులకు చిక్కి కటకటాల వెనక్కి వెళ్ళాడు. ప్రకాశంజిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన డబ్బుకోసం రక్తసంబంధాలను కలుషితం చేసేలా మారిందనడానికి ఉ దహారణగా నిలిచింది. బీమా సంస్థల నుంచి క్లైం పొందేందుకు సొంత చెల్లెలను హత్యచేసిన ఘటన గతేడాది ఫిబ్రవరి 24న ప్రకాశం జిల్లా కాటూరివారిపాలెం సమీపంలో చోటుచేసుకొంది. 1.13 కోట్ల పరిహారం కోసం ఈ ఘాతుకానికి సొంత అన్నేచెల్లెల్ని చంపాడని తేలింది. అప్పట్లో రోడ్డుప్రమాదంగా ఈ కేసు నమోదైంది. అయితే అనంతరం పోలీసుల విచారణలో ఇది హత్యగా తేలింది. ఆ కేసు సంబంధించి వివరాలను పొదిలి సీఐ వెంకటేశ్వర్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పునుగోడుకు చెందిన మాలపాటి అశోక్‌రెడ్డి, సంధ్య అన్నాచెల్లెళ్లు.. సంధ్య (25) కుటుంబ కలహాల కారణంగా భర్తకు దూరంగా ఉంటోంది.. పునుగోడులోని తన అన్న అశోక్‌రెడ్డితో కలిసి ఉంటోంది. అశోక్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో అప్పులు చేసి పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్నాడు. ఒకవైపు భర్తకు దూరమై తన ఇంట్లో ఉన్న చెల్లెలు, మరోవైపు ఆర్థిక ఇబ్బందులు అశోక్‌రెడ్డిని రాక్షసుడిలా మార్చాయి. ఇటు చెల్లెల్ని వదిలించుకోవడమే కాకుండా ఆర్థికంగా లబ్ది పొందవచ్చన్న దురాలోచనలతో పన్నాగం పన్నాడు..చెల్లెలి పేరుతో పలు ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఆమెకు 1.13 కోట్ల రూపాయల వరకు జీవిత భీమా చేయించాడు. ఆపై ఆమెను చంపేసి యాక్సిడెంట్‌గా చిత్రీకరిస్తే భీమా సొమ్ముతో అప్పులు తీర్చేయవచ్చన్న కుట్ర పన్నాడు. అనుకుందే తడవుగా ప్లాన్ అమల్లో పెట్టాడు.. అనారోగ్యంతో బాధపడుతున్న తన చెల్లెల్ని ఒంగోలులోని ఆసుపత్రిలో చికిత్స పేరుతో తీసుకెళ్ళాడు. ఏడాది క్రితం 2024 ఫిబ్రవరి 4న ఒంగోలులోని ఓ ఆసుపత్రికి తీసుకొచ్చాడు. తిరిగి స్వగ్రామం కనిగిరి మండలం పునుగోడుకు వచ్చే క్రమంలో దారి మధ్యలో చెల్లెలు సంధ్యకు మత్తుబిళ్ళలు ఇచ్చి ఆపస్మారక స్థితికి వెళ్ళేలా చేశాడు. అనంతరం మార్గమధ్యంలో పొదిలి మండలం కాటూరివారిపాలెం దగ్గర కారును చెట్టుకు ఢీకొట్టి యాక్సిడెంట్ అయినట్టు మభ్యపెట్టాడు. మత్తులో ఉన్న చెల్లెలు గొంతునులిమి చంపేశాడు.. తనకు స్వల్ప గాయాలయ్యాయని గుంటూరులోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేరాడు. కారు యాక్సిడెంట్‌లో తన చెల్లెలు సంధ్య చనిపోయినట్టు నమ్మబలికిన అశోక్‌రెడ్డి ఆ తరువాత పోస్టుమార్టంలో అసలు నిజం బయటపడుతుందని భయపడ్డాడు. తన స్నేహితుడు మాలకొండారెడ్డికి ఈ విషయం చెప్పి సాయం చేయమని కోరాడు. పోస్టమార్టం రిపోర్ట్ కోసం తన చెల్లెలు సంధ్య యాక్సిడెంట్ కారణంగా చనిపోయిందని చిత్రీకరించేందుకు పోస్టుమార్టం విధుల్లో ఉన్న ఆసుపత్రి ఉద్యోగికి 3 లక్షలు లంచం ఇచ్చాడు. అనుకున్న ప్రకారం సంధ్య అవయవాలను మార్చి రిపోర్ట్ పంపేలా చేశాడు. అయితే ఈ అవయవాల రిపోర్ట్‌ను ఇచ్చేందుకు కొన్ని అనుమానాలు ఉన్నాయన్న కారణంగా వైద్యులు తాత్సారం చేశారు. కొన్నాళ్ళు గడిచిన తరువాత పోస్టుమార్టం రిపోర్ట్ కోసం అశోక్‌రెడ్డి వైద్యులను వత్తిడి చేయడం ప్రారంభించాడు. అశోక్‌రెడ్డి ప్రవర్తనపై పోస్టుమార్టం చేసే వైద్యులకు అనుమానం రావడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అశోక్‌రెడ్డిపై నిఘాపెట్టారు. అశోక్‌రెడ్డికి తెలియకుండా విచారణ ప్రారంభించారు. పోలీసుల విచారణలో అశోక్‌రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగా భీమా డబ్బుల కోసం చెల్లెల్ని హత్యచేసినట్లు తేలడంతో అశోక్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అశోక్‌రెడ్డికి సహకరించిన అతని స్నేహితుడు మాలకొండారెడ్డి, లంచం తీసుకున్న ఆసుపత్రి ఉద్యోగి యూసుఫ్‌ల కోసం గాలిస్తున్నట్టు పొదిలి సిఐ టి. వెంకటేశ్వర్లు తెలిపారు.

## త్రిషకు కల్వకంట్ల కవిత అభినందనలు

హైదరాబాద్,జనవరి 29 : మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్ టోర్నీలో రికార్డు సెంచరీతో చరిత్ర సృష్టించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభినందనలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో త్రిష సత్తా చాటడం మనందరికీ గర్వకారణం. భవిష్యత్తులో త్రిష మరింత రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష.. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మంగళవారం స్కాట్లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ పోరులో త్రిష (59 బంతుల్లో 110 నాటౌట్, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) 53 బంతుల్లోనే శతకం బాది ఈ టోర్నీలో మొట్టమొదటి సెంచరీ చేసిన క్రికెటర్‌గా తన పేరును రికార్డుల పుస్తకాలలో సువర్ణాక్షరాలతో లిఖించుకుంది.

# అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు

**యమున విషపూరిత వ్యాఖ్యల్యపై కేసు**



**చండీగఢ్, జనవరి 29 :** ఆమ్‌ఆద్మీ పార్టీ చీఫ్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు హరియాణా కోర్టు సమన్లు జారీ చేసింది. దిల్లీకి నీటి సరఫరాను అడ్డుకొనేందుకు హరియాణా పాలకులు యమునా నదిని విషపూరితం చేశారంటూ దిల్లీ ఎన్నికల వేళ ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం చెలరేగింది. దీంతో కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై హరియాణా ప్రభుత్వం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైంది. యమునా నది నీటిని విషపూరితం చేసినట్లు కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగానే చేసిన అసత్య వ్యాఖ్యలతో అక్కడి ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌కు హరియాణా కోర్టు సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 17న కోర్టులో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఆ రోజు విచారణకు హాజరు కాకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ సోనిపట్‌లోని చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నోటీసులు జారీ చేసింది. కేజ్రీవాల్ తన ఆరోపణల వెనుక ఉన్న కారణాలను వివరించాలని, హరియాణా ప్రభుత్వం యమునా నది నీటిని విషపూరితం చేస్తుందన్న వాదనలను ధ్రువీకరిస్తూ నివేదిక ఇవ్వాలని అడిగినట్లు సమాచారం. అంతకుముందు కేజ్రీవాల్ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యమంటూ హరియాణా మంత్రి విపుల్ గోయల్ తీవ్రంగా స్పందించారు. 'కేజ్రీవాల్ మా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల హరియాణా, దిల్లీ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆయన నిరాధార ఆరోపణలు చేస్తుంటే మేము ఊరికే విడిచిపెట్టం. దీనిపై తగిన చర్యలు తీసుకుంటాం. కేజ్రీవాల్ మాటలు అవాస్తవమని నిరూపిస్తాం' అని మండిపడ్డారు.


ఇదిలా ఉండగా.. దిల్లీ సరిహద్దుల్లో హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నదిలో నీటిని తాగారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్ని భయానికి గురిచేసేలా కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకర మన్నారు. తాను ఈరోజు యమునా నది వద్ద నీరు తాగినట్లు తెలిపారు. సీఎం నయాబ్ సింగ్ నీరు తాగినట్లు ఉన్న వీడియోను 'ఎక్స్'లో పోస్టు చేసిన కేజ్రీవాల్.. ఆ నీరు విషపూరితంగా ఉండటంతో నయాబ్ సింగ్ సైనీ నీటిని తాగినట్లు నటించి.. ఆ తర్వాత ఆ నదిలోనే ఉమ్మేశారని పేర్కొన్నారు. అమ్మోనియా కాలుష్యంతో యమునా నదిలో నీరు దిల్లీ ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమని తాను చెబితే.. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని బెదిరించారన్నారు. తాము తాగలేని అదే విషపూరిత నీటిని దిల్లీ ప్రజలకు ఇవ్వాలని వారు కోరుకుంటున్నారు.. ఎప్పటికీ అలా జరగనివ్వనని పేర్కొన్నారు.

# 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

**500లకే గ్యాస్ సిలిండర్ సరఫరా**

**25లక్షల వరకు ఉచిత ఆరోగ్య భీమా**

**ఢిల్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల**



**న్యూఢిల్లీ,జనవరి 29 :** ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని రోజులకు ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను బుధవారం విడుదల చేసింది. రాజధానిలో అధికారంలోకి వచ్చినట్లయితే, కుల గణన నిర్వహిస్తామని, పూర్వాంచలీలకు ఒక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామన కాంగ్రెస్ వాగ్దానం చేసింది. 2013లో ఆప్ చేతిలో అధికార చ్యుతి పొందిన కాంగ్రెస్ మహిళలకు నెలకు రూ. 2500 గ్రాంట్ ఇస్తామని, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని, రూ. 500 ధరకు ఎల్‌పిజి సిలిండర్లు సమకూరుస్తామని కూడా వాగ్దానం చేసింది. పార్టీ గ్యారంటీల్లో రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం, ఉచిత రేషన్ కిట్లు పంపిణీ కూడా ఉన్నాయి. మేనిఫెస్టోను 22 ప్రధాన దృష్టి రంగాలుగా విభజించడమైంది. ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మేనిఫెస్టోను విడుదల చేశారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్ల ఇన్‌చార్జి జైరామ్ రమేష్ ఆయన వెంట ఉన్నారు. విద్యాధిక నిరుద్యోగ యువతకు ఒక సంవత్సరానికి నెలకు రూ. 8500 ఆర్థిక సహాయాన్ని కూడా మేనిఫెస్టో వాగ్దానం చేస్తోంది. రూ. 5 ధరకు భోజనం సరఫరా చేసే 100 ఇందిరా క్యాంటీన్లను నగర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని కూడా పార్టీ ప్రతిపాదించింది. కాలుష్యం విషయంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని, ఆప్ నాయకత్వంలోని ఢిల్లీ ప్రభుత్వాన్ని జైరామ్ రమేష్ తూర్పారబట్టారు. సంక్షోభం పరిష్కారంలో అవి విఫలమయ్యాయని రమేష్ ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఫలితాలను 8న ప్రకటిస్తారు.

# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

**9మంది భారతీయుల దుర్మరణం**

న్యూఢిల్లీ,జనవరి 29 : సౌదీ అరేబియా పశ్చిమ ప్రాంతంలోని జిజాన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. మృతుల కుటుంబ సభ్యులతో పాటు భారత్‌లోని అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నామని.. వారికి పూర్తి సహకారం అందిస్తున్నట్లు 'ఎక్స్'లో తెలిపింది. అయితే, ఈ ప్రమాదం ఎలా జరిగింది? మృతులు ఏయే ప్రాంతాలకు చెందినవారనే వివరాలు మాత్రం తెలియలేదు. 'సౌదీ అరేబియా పశ్చిమ ప్రాంతంలోని జిజాన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది భారతీయులు మరణించడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. బాధిత కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ పూర్తి సహకారం అందిస్తోంది. భారత్‌లోని అధికారులు, బాధిత కుటుంబాలతో టచ్‌లో ఉన్నాం. ఈ ఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. మరిన్ని వివరాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు 8002440003(టోల్ ఫ్రీ), 0122614093, 0126614276, 0556122301(చిఠజీబిబం÷ఔ)ఏర్పాటు చేశాం' అని పేర్కొంది. మరోవైపు, ఈ విషాద ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పందించారు. ప్రమాదంలో భారత పౌరుల మరణవార్త తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. బాధిత కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతోన్న జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## బడి పంతులుగా మారిన ఐటీడీఏ పీవో

భద్రాచలం,జనవరి 29 : ఐఏఎస్‌లు అంటే కార్యాలయాలకు పరిమితమయ్యేవారు గతంలో కానీ ఇప్పుడు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు కొందరు ఐఏఎస్‌లు, క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామం తిరుగుతూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకునేందుకు నిత్యం పర్యటనలు చేస్తున్నారు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏ పీవోలుగా విధులు నిర్వహించే ఐఏఎస్ లు పాలనపరంగా గిరిజనులతో మమేకం అవ్వాలి అప్పుడే వారి సాధకబాధకులు తెలుస్తుంటాయి, గతంలో కొందరు కార్యాలయాలకే పరిమితమవగా మరికొందరు తమ మార్కు చూపించి గిరిజనుల మననాలు పొందారు, ఆకోవకు చెందిన వ్యక్తి ప్రస్తుతం భద్రాచలం ఐటిడిఏ పిఓగా విధులు నిర్వహిస్తున్న రాహుల్ కూడా.. నిత్యం ప్రజల్లో తిరుగుతూ క్షేత్రస్థాయిలో గిరిజన ప్రాంతాలను పర్యవేక్షిస్తూ వారికి ఆర్థిక స్వాలంబన కలిగించేందుకు తన ఆలోచనలకు పందును పెడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్. మొదటగా చిరుమళ్ళ ఆశ్రమ పాఠశాలలో తనిఖీ నిర్వహించిన ఆయన ఉ పాధ్యాయుల బోధన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో ఉపాధ్యాయులు పాఠశాలలోనే ఉండి, పది పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. డైనింగ్ హాల్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకున్న పిఓ వచ్చే ఎండాకాలంలో డైనింగ్ హాల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. అనంతరం వట్టం వారి గుంపులోని మరో గిరిజన పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వారితో కలిసి కూర్చుని బోర్డులపై రాయిస్తూ పాఠాలు ఎలా నేర్చుకోవాలో సూచించారు. వారితో ముచ్చటిస్తూ విద్యే మన తలరాతను మారుస్తుందని మంచిగా చదువుకోవాలని జీవితంలో ఒక ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## మహాకుంభమేళాకు మరో ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్,జనవరి 29 : మహా కుంభమేళాకు వెళ్లాలనుకునే భక్తులకోసం మరో 4 ప్రత్యేకరైళ్లను నడపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఇందులో రెండు ప్రత్యేక రైళ్లు ఫిబ్రవరి 5, 7 తేదీల్లో చర్లపల్లి నుంచి దానాపూర్‌కు, 7, 9 తేదీల్లో మరో రెండు రైళ్లు తిరుగు ప్రయాణంలో దానాపూర్ నుంచి చర్లపల్లికి రానున్నాయి. మార్గమధ్యంలో ఖాజీపేట్, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బలార్ష, చంద్రాపూర్, సేవాగ్రమ్, నాగ్‌పూర్..తదితర స్టేషన్లలో ఈ ప్రత్యేక రైళ్లకు హాల్ట్ ఏర్పాటు చేసినట్లు సీపీఆర్‌ఓ శ్రీధర్ తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
30 జనవరి
2025





# ఐసీసీ ర్యాంకింగ్స్..

## టాప్-5లోకి దూసుకొచ్చిన వరుణ్ చక్రవర్తి



టీమ్ఇండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో అతను అదరగొడుతున్నాడు. మంగళవారం ఇంగ్లిష్ జట్టుతో జరిగిన మూడో టీ20లో వరుణ్ 24 పరుగులే ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమిపాలైనప్పటికీ వరుణ్ చక్రవర్తి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ సూపర్ పెర్ఫామెన్స్‌తో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. అతను ఏకంగా 25 స్థానాలు ఎగబాకి ఐదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఒక స్థానం మెరుగై తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. ఇంగ్లిష్ జట్టు పేసర్ జోఫ్రా ఆర్చర్ 13 స్థానాలు జంప్ చేసి ఆరో ర్యాంకు సాధించాడు. భారత ఫాస్ట్‌బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తొమ్మిదో స్థానంలో ఉండగా.. రవి బిష్ణోయ్ ఐదు స్థానాలు దిగజారి 10వ ర్యాంకుకు పడిపోయాడు. అక్షర్ పటేల్ ఐదు స్థానాలు మెరుగై 11వ ర్యాంకు దక్కించుకున్నాడు. టీ20ల్లో బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. తిలక్ వర్మ ఒక స్థానం మెరుగై ఫిల్ సాల్ట్‌ను వెనక్కినెట్టి రెండో ర్యాంక్‌లో నిలిచాడు. సూర్యకుమార్ యాదవ్, జోస్ బట్లర్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు.



# అక్కడుంది విరాట్ కోహ్లీ..

## లైవ్ స్ట్రీమింగ్‌కు బీసీసీఐ ఓకే!

విరాట్ కోహ్లీ 13 ఏళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఢిల్లీ తరఫున జనవరి 30 నుంచి రంజీ ట్రోఫీ చివరి రౌండ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. రోస్టర్ విధానంలో మూడు మ్యాచ్‌లు మాత్రమే లైవ్ స్ట్రీమింగ్‌కు అవకాశం ఉంది. అందులో తొలుత విరాట్ ఆడే మ్యాచ్‌కు చోటు లేదు. కానీ, బీసీసీఐ తన నిర్ణయాన్ని చివరి క్షణంలో మార్చుకున్నట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. "జియో సినిమా ఓటీటీలో ఢిల్లీ మ్యాచ్ లైవ్ స్ట్రీమింగ్ కానుంది. ఈమేరకు బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్షంగా చూడలేకపోయిన వారికి ఇది శుభవార్త. హాయిగా ఇంట్లో కూర్చొని మ్యాచ్‌ను వీక్షించే అవకాశం ఉంది" అని బీసీసీఐ అధికారి ఒకరు పీటీఐకి వెల్లడించారు. ఇప్పటికే విరాట్ కోహ్లీ ఢిల్లీ స్క్వాడ్‌తో కలిసి ప్రాక్టీస్ కూడా చేసేస్తున్నాడు.

### కుర్రాడికి కోహ్లీ సలహాలు..

ఢిల్లీలో ప్రాక్టీస్ చేస్తుండగా.. కుర్రాళ్లకు విరాట్ కోహ్లీ సలహాలు ఇస్తూ కనిపించాడు. అదే సమయంలో కోహ్లీ వద్దకు ఓ బాలుడు వచ్చాడు. భవిష్యత్తులో భారత క్రికెట్ జట్టుకు ఆడాలంటే ఏం చేయాలని కోహ్లీని అడిగాడు. దానికి స్టార్ క్రికెటర్ స్పందిస్తూ.. "అందుకోసం చాలా కష్టపడాలి. రోజూ సాధనకు వెళ్లాలని మీ నాన్న నీకు చెప్పకూడదు. సొంతంగా నువ్వే ఉదయాన్నే లేచి ప్రాక్టీస్‌కు వెళ్తున్నానని చెప్పాలి. ఎవరైనా ఒక గంట చేస్తే.. నువ్వు రెండు గంటలు సాధన చేయాలి. అదొక్కటే మార్గం" అని తెలిపాడు. ఆ పిల్లాడు మరెవరో కాదు.. కోహ్లీ చిన్ననాటి స్నేహితుడు షావెజ్ కుమారుడు కబీర్. నాలుగో తరగతి చదువుతున్న అతడు కోహ్లీ కోసం అరుణ్ జైట్లీ మైదానికి వచ్చాడు.

### కేఎల్ రాహుల్‌పైనా దృష్టి..

ఆస్ట్రేలియా పర్యటనలో ఓపెనర్‌గా వచ్చిన కేఎల్ రాహుల్ కొన్ని మ్యాచుల్లో మెరిశాడు. అతడు కూడా ఈసారి రంజీ మ్యాచ్ బరిలోకి దిగనున్నాడు. కర్ణాటక తరఫున ఆడనున్నాడు. కేఎల్ ఆడే మ్యాచ్ లైవ్ స్ట్రీమింగ్ జరగనుంది. హరియాణాతో కర్ణాటక తలపడనుంది. దీంతోపాటు పంజాబ్ బెంగాల్, బరోడా జమ్మూకశ్మీర్ మ్యాచ్‌లనూ బీసీసీఐ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. గత మ్యాచ్‌లో ముంబయి వంటి బలమైన జట్టుపై జమ్మూ కశ్మీర్ అద్భుత విజయం సాధించిన సంగతి తెలిసిందే.



# కెప్టెన్‌గా 'కూల్'.. ఫ్యాన్‌గా 'వెరీ హాట్'..

## ఎంఎస్ ధోనీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రోమో!

టీమ్ఇండియాకు ఛాంపియన్స్ ట్రోఫీని అందించిన కెప్టెన్ ఎంఎస్ ధోనీ. 2013లో ధోనీ సారథ్యంలోనే భారత్ విజేతగా నిలిచింది. దాదాపు 12 ఏళ్ల తర్వాత ఈ ఐసీసీ ట్రోఫీని మళ్లీ దక్కించుకొనేందుకు టీమ్ఇండియా సిద్ధమవుతోంది. రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్ బరిలోకి దిగనుంది. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నీ ప్రారంభం కానుంది. రోహిత్ సేన ఆడే మ్యాచులన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. ఈక్రమంలో మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో రూపొందించిన ప్రోమోను బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇప్పుడది వైరల్‌గా మారిపోయింది. ఐసీసీ టోర్నీలో ఉండే పోటీపైనా ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కెప్టెన్‌గా తానెప్పుడూ కూల్‌గానే ఉన్నానని.. ఇప్పుడు అభిమానిగా మ్యాచులను చూడబోతుండటం చాలా హాట్‌గా అనిపిస్తోందని పేర్కొన్నాడు. అందుకోసం డీఆర్ఎస్ (ధోనీ రిఫ్రిజిరేషన్ సిస్టమ్)ను సిద్ధం చేసుకున్నా సరిపోవడం లేదని వెల్లడించాడు.

"నేను కెప్టెన్ ఛాంపియన్స్ ట్రోఫీని ఆడా. మైదానంలో నేను చాలా కూల్‌గానే నిర్ణయాలు తీసుకున్నా. కానీ, అభిమానిగా ఈ ట్రోఫీని చూడబోతుండటం నన్ను కూల్‌గా ఉంచేలా లేదు. పోటీని చూస్తుంటే రసవత్తరంగా జరగడం ఖాయమనిపిస్తోంది. మన జట్టు బలంగా ఉన్నప్పటికీ ఒక్క మ్యాచ్ కోల్పోయినా.. టోర్నమెంట్ నుంచి బయటకు వెళ్లిపోవాల్సి ఉంటుంది. ఈ టెన్షన్ నేపథ్యంలో బయటే కాకుండా నాలోనూ టెంపరేచర్ పెరిగిపోతోంది" అని ధోనీ వ్యాఖ్యానించినట్లు ఆ వీడియోలో ఉంది. దీంతో ఐస్ గడ్డలతో తయారుచేసిన దుస్తులు, టోపీని ధోనీ ధరించినట్లుగా చూపించారు. బయట నుంచి ట్యాంకర్లతో ఐస్‌ను తీసుకొచ్చి డంప్ చేసినా వేడి తగ్గడం లేదంటూ ధోనీ ఇచ్చిన హావభావాలు ఆకట్టుకున్నాయి. చల్లగా ఉన్నప్పటికీ.. మ్యాచుల దెబ్బకు అవి సరిపోవడం లేదని ధోనీ రిఫ్రిజిరేషన్ సిస్టమ్ కావాలని థర్డ్ అంపైర్‌కు సూచించినట్లు సిగ్నల్ ఇచ్చాడు. పూర్తిగా ఐస్ గడ్డలతో ముంచేసినా ధోనీకి హీట్ మాత్రం తగ్గలేదట. ఆ వీడియోను మీరూ చూసేయండి..



# ఎవరైనా ఇన్ని బంతులు వృథా చేస్తారా?

## హార్దిక్ బ్యాటింగ్‌పై మాజీలు

ఇంగ్లండ్‌తో మూడో టీ20 మ్యాచ్‌లో హార్దిక్ పాండ్య (35 బంతుల్లో 40 పరుగులు) భారత్ తరఫున అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. కానీ, జట్టును మాత్రం గెలిపించలేకపోయాడు. ఇంగ్లండ్ నిర్దేశించిన 172 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 145 పరుగులకే పరిమితమైంది. అయితే, మిడిల్ ఓవర్లలో పాండ్య చాలా నెమ్మదిగా ఆడాడని.. స్ట్రైక్‌ను రొటేట్ చేయడంలో విఫలమైనట్లు మాజీ క్రికెటర్లు పార్థివ్ పటేల్, కెవిన్ పీటర్సన్ వ్యాఖ్యానించారు. టీ20ల్లో క్రీజ్‌లో సెట్ కావడానికి 20 నుంచి 25 బంతులు తీసుకోకూడదని పేర్కొన్నారు. మిడిల్ ఓవర్లో చాలా బాల్స్‌ను వృథా చేయడం వల్లే టీమ్ఇండియా ఓటమి పాలైందని తెలిపారు. "టీ20ల్లో క్రీజ్‌లో కాస్త కుదురుకోవడానికి చాలా తక్కువ బంతులనే తీసుకోవాలి. అంతేకానీ 20 నుంచి 25 బంతులను తీసుకుంటే మ్యాచ్‌లో ఆధిపత్యం సాధించలేం. హార్దిక్‌ను తీసుకుంటే అతడు చివరికి 35 బంతుల్లో 40 పరుగులు మాత్రమే చేశాడు. ఓ వైపు మ్యాచ్ క్లిష్టంగా మారినప్పుడు దూకుడు అవసరం. ప్రధాన బ్యాటర్‌గా పాండ్య దూకుడుగా ఆడి ఉంటే బాగుండేది. కానీ, అతడు ఇన్నింగ్స్ ఆరంభంలో చాలా బంతులను వదిలేశాడు. కనీసం స్ట్రైక్‌ను రొటేట్ చేయడంలో విఫలమయ్యాడు" అని భారత మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ వ్యాఖ్యానించాడు.

### బ్యాటింగ్ ఆర్డర్ సరిగ్గా లేదు: పీటర్సన్

ఇంగ్లండ్‌తో మూడో టీ20లో భారత బ్యాటింగ్ ఆర్డర్ సరిగ్గా లేదనిపిస్తోందని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ తెలిపాడు. ధ్రువ్ జురెల్‌ను ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు పంపించడం సరైంది కాదని గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని మేనేజ్‌మెంట్‌కు కెవిన్ సూచించాడు. "బ్యాటింగ్ ఆర్డర్‌పై టీమ్ఇండియా దృష్టిపెట్టాలి. ధ్రువ్ జురెల్ ఇప్పటికే తానేంటో నిరూపించుకున్నాడు. లోయర్ ఆర్డర్‌లో అతడిని పంపించకుండా ఉండాల్సింది. ఆఖర్లో కుడి - ఎడమ బ్యాటింగ్ ఆర్డర్ గురించి ఆలోచించడం సరైంది కాదు. అత్యుత్తమ బ్యాటర్లను ముందు వరుసలో పంపించాలి" అని పీటర్సన్ వెల్లడించాడు. పార్థివ్ పటేల్ కూడా ఇదే అంశానికి మద్దతుగా నిలిచాడు. టాప్-4 వరకే అలాంటి కాంబినేషన్‌ను సెట్ చేసుకోవాలన్నాడు.



# 14 నెలలు ఆగాడు..

## ఇంకో 2 మ్యాచుల్లో ఛాన్స్ ఇస్తే చాలు

### షమీ బౌలింగ్‌పై రాయుడు

దాదాపు 14 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ పునరాగమనం చేశాడు. గత వన్డే ప్రపంచ కప్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్న షమీని ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కూ భారత మేనేజ్‌మెంట్ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. తొలి రెండు టీ20ల్లో ఆడే అవకాశం రాలేదు. మూడో మ్యాచ్‌లో ఆడినా ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. కానీ, అతడి రన్నప్ బాగుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ అభినందించాడు. తాజాగా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కూడా షమీకి మరిన్ని అవకాశాలు ఇవ్వాలని.. అప్పుడే బౌలింగ్‌లో రిథమ్‌ను సాధించేందుకు వీలుంటుందని పేర్కొన్నాడు. గాయం నుంచి కోలుకుని వచ్చాక సాధారణ స్థితికి రావడం చాలా కష్టమని తెలిపాడు. "బౌలింగ్ చేసేటప్పుడు మంచి రన్నప్ ఉంటే రిథమ్ దొరుకుతుంది. ఇప్పుడు క్రీజ్ వద్దకు చాలా మంచి వేగంతో వచ్చాడు. కానీ, గతంలో ఉన్నట్లు బౌలింగ్ మెరుగ్గా లేదనిపిస్తోంది. అయితే, గాయం నుంచి కోలుకుని వచ్చాక శరీరం కదలికల్లో మార్పులు ఉంటాయి. వాటన్నింటిని సరైన దారిలో పెట్టుకోవడానికి కాస్త సమయం పడుతుంది. దేశవాళీలో షమీ నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించాడు. ఇప్పుడు షమీ బాడీ కూడా చాలా బాగుంది. బౌలింగ్‌లో లయను అందుకోవడానికి అదనంగా శ్రమించాలి. ఇంగ్లండ్‌తో పొట్టి సిరీస్‌లో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. వాటిల్లో అతడిని ఆడించాలి. తప్పకుండా రిథమ్ అందుకొంటాడు" అని రాయుడు వెల్లడించాడు.




# టెస్టుల్లో స్టీవ్ స్మిత్ 10,000 పరుగులు..

## 15వ బ్యాటర్‌గా రికార్డు

**గాలే:** అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ చరిత్ర సృష్టించాడు. టెస్టుల్లో పది వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆ ఘనతను అందుకున్న 15వ బ్యాటర్ అయ్యాడు. దీంతో ఎలైట్ క్రికెటర్ల జాబితాలో చేరాడతను. ఇండియాతో ఇటీవల జరిగిన టెస్టు సిరీస్ సమయంలో.. స్మిత్ పది వేల పరుగుల మైలురాయికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. అయితే ఇవాళ శ్రీలంకతో ప్రారంభమైన టెస్టులో ఆ మైలురాయి దాటేశాడు. టెస్టుల్లో పది వేల రన్స్ చేసిన బ్యాటర్లలో 15వ ప్లేయర్‌గా నిలిచాడతను. ఆస్ట్రేలియా తరఫున నాలుగవ బ్యాటర్ అయ్యాడు. గతంలో పది వేల రన్స్ చేసిన ఆసీస్ బ్యాటర్లలో రికీ పాంటింగ్(13,378), అలన్ బోర్డర్(11,174), స్టీవ్ వా(10,927) ఉన్నారు. టెస్టుల్లో లీడింగ్ రన్ స్కోరర్‌గా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. అతను 15,921 రన్స్ చేశాడు.





## సినిమాకు ఎంట్రీ ఇస్తున్న సైఫ్ కొడుకుహీరోయిన్‌గా శ్రీలీల..?

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయ-బోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రొడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహింద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయ-బోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహర్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## వయస్సు సమస్యే కాదు ప్రగ్యా జైస్వాల్

మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది జబల్ పూర్ సుందరి ప్రగ్యా జైస్వాల్. ఆ తర్వాత వరుణ్ తేజ్‌తో నటించిన కంచె సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటించిన లెజెండ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇటీవలే మరోసారి బాలకృష్ణతో కలిసి డాకుమహారాజ్‌లో మెరిసింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సీనియర్ హీరో బాల కృష్ణతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం, నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది ప్రగ్యా జైస్వాల్. ఆయన ఒక లెజెండ్, బాలకృష్ణ పేరు చెప్పగానే నాకు పాజిటివిటీ అనే పదం గుర్తొస్తుంది. బాలకృష్ణ అందరినీ ఒకేలా గౌ రవిస్తారు.. చాలా మంచి మనిషి. పాత్రకు తగ్గట్టుగా యాక్టర్లను సెలెక్ట్ చేస్తారు తప్ప వారి వయస్సును చూసి సినిమా అవకాశాలి వ్వరంది.



## 15 ఏళ్ల తరువాత పిలుపు వచ్చింది : తాప్సీ

15 ఏళ్లలో తొలిసారి నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడి సినిమా వేడుకకు ఆహ్వానం వచ్చిందని అన్నారు హీరోయిన్ తాప్సీ. తాజాగా ఆమె 'బ్యాడ్‌గర్ల్' అనే చిత్ర టీజర్ లాంచ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుక చెన్నైలో జరిగింది. మరి తాప్సీ చెబుతున్న ఆ ఇష్టమైన దర్శకుడు ఎవరు? ఏంటా కథ? అనే విషయంలోకి వస్తే.. బాలీవుడ్ దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యాడ్‌గర్ల్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చెన్నై నగరంలో జరిగిన వేడుకలో విడుదల చేశారు. గ్రాస్‌రూట్ ఫిల్మ్ కంపెనీ పతాకంపై తెరకెక్కిన ఈ మూవీకి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది స్వరాలు సమకూర్చారు. ఈయన తమిళ చిత్రానికి సంగీతం అందించడం ఇదే తొలిసారి. దర్శకుడు వెట్రిమారన్ వద్ద 'వడ చెన్నై', 'విచారణై' వంటి సినిమాలకు అసిస్టెంట్‌గా పనిచేసిన వర్షా భరత్ ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri
pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986